# నాగుల చవితి

సూర్యుడు పడమటికొండలచాటు నుండి మాయమైపోతున్నాడు. పక్షులు కలకలమంటూ తిరిగి గూళ్లకు చేరుకొంటున్నాయ్. తల్లులకొరకు దూడలు 'అంబా' అని అరుస్తున్నాయి. గోధూళి పొగమంచువలె కమ్ముకుంటోంది. ఆ సంజ నీరెండలో ఊరిబైటనున్న దెయ్యాల కొంపలో ఇద్దరు అభాగ్యులు తమ దురదృష్టాలను తలచుకుంటూ దుఃఖిస్తున్నారు.

"మధ్యాహ్నం ఒక్క మెతుకుకూడ దొరకలేదు. నీళ్లైనా దొరికిందా?" మెల్లగా ప్రశ్నించాడు నారాయణ.

వీరయ్య భారంగా నిట్టూర్చాడు.

"ఒక తల్లి దయతలచి పిడికెడుకూడు వడేసింది. అది తిని కాసిన్ని మంచినీళ్లు తాగేను."

"అదృష్టవంతుడివి. నీవు చిన్నవాడవవటంచేత దయతలచి భిక్షం పెడుతున్నారు. నాకెవరు పెడతారు? అడిగితే కూలి చేసుకోలేవా అంటూ విరుచుకు పడుతున్నారు. అందరూ కూలి చేసుకోమనటమే కాని కూలి ఇచ్చేవారొకరూ కనిపించలేదు" అంటూ మోకాళ్ళకు తలానించి కళ్లు మూసుకున్నాడు నారాయణ.

"అయితే ఉదయంనుండి నీవేమీ తినలేదా సారీ?"

"లేదు...ఉంటేగా తినటానికి?"

"నావద్ద కొంచెం బియ్యం ఉన్నాయి సారీ! నేను వంటచేస్తాను. నీవు వెళ్ళి స్నానం చేసిరా. కొంత బడలిక తగ్గుతుంది" అని తనవద్దనున్న చిన్నమూట విప్పేడు.

నారాయణ ఓసారి వీరయ్యముఖంలోనికి చూసి అతను విప్పిన మూటవైపు చూశాడు.

"ఇద్దరికీ అవెలా సరిపోతాయి వీరయ్యా?" నీరసంగా అడిగాడు.

"నేను మధ్యాహ్నం తిన్నాగా...అందువలన రాత్రికి నేను పస్తున్నా పరవాలేదు. నీవీ రాత్రికి తింటే మళ్లీ రేపు రాత్రివరకు బాధ ఉండదు."

వీరయ్య మాటలు విని నారాయణ ఆశ్చర్యపోయాడు.

"వీరయ్యా! నా అనేవారెవరూ లేని ఈ లోకంలో నువ్వొక ఆప్తుడిలా ఆదుకుంటున్నావు. ఈనాటినుండి నువ్వు నాకు స్నేహితుడివి కావు, తమ్ముడివి. ఇప్పటినుండి నువ్వు నన్ను "అన్నా" అని పిలుస్తుండు. ఏం! అలా పిలుస్తావా?"

"అలాగే పిలుస్తాలే సారీ... స్నానానికి పద" అంటూ మూలనున్న చిన్నచట్టి తీసి పట్టుకుని తనకూడ కాలువకు బయలుదేరాడు.

కాలువలో స్నానం చేయటంవలన నారాయణకు సగం బడలిక తగ్గి ఉత్సాహం వచ్చింది. కడుపునిండా నీళ్ళు త్రాగి స్నానం ముగించుకున్నాడు. వీరయ్య చట్టిని ఇసుకతో తోమి శుభ్రంగా కడిగి దానినిండా నీళ్లునింపాడు. ఇద్దరూ తిరిగి కొంపకు చేరుకున్నారు.

దగ్గరలోనున్న గుడిసెవద్దకు వెళ్ళి వీరయ్య నిప్పు పట్టుకొనివచ్చాడు. ఈలోగా నారాయణ ఎండిన ఆకులు, పుల్లలు ఏరి పొయ్యిదగ్గర కుప్పగా పెట్టేడు.

## కొండపల్లి సాంబమూర్తి

ఎట్లాగైతేనేం పావుగంటలో అన్నం ఉడికింది. అప్పటికిగాని ఉప్పులేదని వారిద్దరికీ జ్ఞాపకంరాలేదు.

"అన్నం ఉడికింది కాని ఉప్పో?" అన్నాడు నారాయణ.

"అరె! నాకింతవరకు జ్ఞాపకమేలేదు. ఉండు... బజారుకు వెళ్ళి ఉప్పూ... నంజుకుందుకుకూడ ఏమైనా తెస్తాను" అని పరుగెత్తి వెళ్లిపోయాడు వీరయ్య. కొంపలో నారాయణ ఒక్కడే మిగిలాడు.

"తనగురించి వీరయ్య రాత్రికి పస్తుండదలచుకున్నాడు. దాంతో సరిపెట్టక అన్నం వండి ఇప్పుడు ఉప్పుకొరకు బజారుకు వెళ్ళాడు. తనేదైనా పని చూసుకుని వీరయ్యను చదివించాలని నిశ్చయించుకున్నాడు. మెల్లగా లేచి ఉడికిన అన్నం చూశాడు. అన్నం తక్కువైనా గంజి ఎక్కువగా ఉంది. ఇద్దరికీ సరిపోతుందనుకున్నాడు. మూలనున్న ఇంకో చట్టి తీశాడు. దానికి చిల్లుఉంది. చట్టి పట్టుకుని మళ్ళీ కాలువకు వెళ్లి దానిని శుభ్రంగా కడిగాడు. ఆకుఒకటి త్రుంచి మడిచి చిల్లిలో పెట్టి కొంపకు చేరుకున్నాడు.

పావుగంట గడిచింది. మసకగా చీకటి కూడ పడింది. వీరయ్యరాలేదు. రోడ్డువైపు చూస్తూ కూర్చున్నాడు నారాయణ.

కొంతసేపటికి వీరయ్య మెల్లగా వచ్చాడు. వీరయ్య ఆకారం కన్పిస్తోంది


FBY 32 TEL



ఇతడు యౌవ్వన సత్తువను కార్యసిద్ధిని పొందుచున్నాడు

ఎందుకనగా ఇతడు

బైల్ బీన్స్

అదనపు సుఖవిరేచనకారిని సేవించుచున్నాడు.

అచ్చమైన బైల్ బీన్స్ డాక్టర్లచేత ఆమోదింపబడినవి, జగత్ ప్రసిద్ధమైనవి. ఇవి విరేచనబద్ధమును, మాంద్యతను, అజీర్ణమును, కాలేయ బాధను పారద్రోలును, ఇంతేగాక, బైల్ బీన్స్ మీకు జవశక్తులను గలిగించి ఆధునిక జీవితమందు కార్యసిద్ధికి అవసరమగు జీవదాతృత్వమును గలిగించునట్టి విలువైన గొప్ప సహకారమును గలిగియున్నవి. బైల్ బీన్సును విడువకుండా సేవించుటను ఇప్పుడే ఆరంభించుడు, మరి మీరు ఎల్లప్పుడూ అత్యధిక బలముగా నుందురు.




మీరు అచ్చమైన బైల్ బీన్స్ కొరకు నమ్మకంగా చూచుకొనుడు.

మందుల షాపులందు దొరకును

మద్రాసు సోల్ ఏజంట్లు: దాదా & కంపెని, పార్కు టౌన్, మద్రాసు-8

కాని అతని చేతిలోనున్న వస్తువులు నారాయణకు కనిపించలేదు.

"నూనె ఇదుగో అన్నయ్యా! ప్రమిదలో పోసి దీపం వెలిగించు" అంటూ ఆను దొప్పతో నూనె అందించాడు వీరయ్య. "అన్నయ్యా" అనే మధురమైన పిలుపు విని నారాయణ ఆనందంలో తేలిపోయాడు. నూనె అందుకుని ప్రమిదలో పోశాడు. పొయ్యివద్దకు వెళ్ళి కొన్ని ఎండుటాకులు దానిలో వేసి, ఊది, మంటచేసి దీపం వెలిగించాడు. వీరయ్య వొడిలో వేసుకొని తెచ్చిన వస్తువులు నేలపై పెడుతున్నాడు.

కొన్ని ఉల్లిపాయలు, కొన్ని పచ్చిమిరపకాయలు, నాలుగు వానిమార్కు సిగరెట్లు, కొన్ని బీడీలు ఇవి వీరయ్య తెచ్చిన సామానులు.

"ఇవన్నీ ఎక్కడివి?" అన్నాడు ఆశ్చర్యంతో నారాయణ.

"బజార్లో దుకాణాలదగ్గర ఉల్లిపాయలు, మిరపకాయలు, ఉప్పు చిమ్మేస్తారు. ఇంకా కొంతసేపుంటే బాగుంటుందని వచ్చిపోయేవారినందరిని అడుగుతూ నిలుచున్నాను అదృష్టవశాత్తు నేనడగకు దొరికింది. కాని నూనె, అర్ధణా సిగరెట్లు, మూడుకానుల బీడీలు కొని తెచ్చాను. రేపటివరకు మనకేమీ పరవాలేదు. మహారాజుల్లా ఉండొచ్చు. రెండుకానులు నిలవకూడా ఉంది" అన్నాడు ధీమాగా వీరయ్య.

"సిగరెట్లు, బీడి రెండుకు కొన్నావ్, డబ్బు లుండలేకపోయావా, రేపటిదియ్యేనికైనా పనికివచ్చేవి."

"రేపటిసంగతి ఇప్పుడెందుకులెద్దూ. నేను తెచ్చానని ఇప్పుడంటున్నావు కాని ఒకవేళ తెచ్చి ఉండకపోతే నేనేం చేయగలావా? అనే నాదిని. పోనీ దానికంచి వాదనెందుకు! నేనం భోంచేద్దాం. ఉల్లిపాయతో నంజుకుంటావో, లేకపోతే ఉప్పులో నంచుకొని మిరపకాయతో నంజుకుంటావో నీ ఇష్టం."

"నువ్వుకూడా రా.. వీరయ్యా! ఇద్దరం కలిసే భోంచేద్దాం."

"ఉహూ......నాకాకలిగా లేదు" అన్నాడు వీరయ్య.

వీరయ్యకు ఆకలి ఎందుకులేదో నారాయణ గ్రహించుకొన్నాడు.

"గంజి ఎక్కువగా ఉంది నేనొక్కడ్నీ అంత గంజి తాగలేను, కాబట్టి నువ్వు సగం గంజైనా తాగు."

వీరయ్య దానికి ఒప్పుకున్నాడు. నారాయణ చిల్లి ఉన్న నట్టిలో సగం గంజిపోసి వీరయ్యకు ఇచ్చి మిగిలినది తను తీసుకున్నాడు.

ఆకలి బాగ తీర్చుకున్నాక, చెరొక సిగరెట్టు ముట్టించి తీరిగ్గా కూర్చున్నారు.

"ఈవేళ బజార్లో కోడిగుడ్లు విపరీతంగా అమ్ముడు పోతున్నాయి" అన్నాడు వీరయ్య.

"రోజూ అమ్ముడవుతుంటాయి. ఈ దినం కొంచం ఎక్కువ కాబోలు"

"అది కాదన్నయ్యా! రేపు నాగులచవితిగా...పుట్టలో వేయటానికి అందరూ కొంటున్నారు."

"హు ... మనలాంటి నిర్భాగ్యులకు పండుగ లొకటా?"

"రేపు మనకి కూడా పండుగేనన్నయ్యా."

"నీకేమైనా మతి చలించలేదు కదా!"

"నిజమే నన్నయ్యా! మా అయ్య నాగుల చవితి వచ్చిందంటే పదిహేను రోజుల బత్తెం సంపాదించేవాడు. మనిద్దరం కలసి రేపు నెలరోజుల బత్తెం సంపాదించవచ్చు" అన్నాడు వీరయ్య ఉత్సాహంగా.

"ఒక్కరోజుకి సరిపడే బిచ్చం పెట్టని వారు, నెలరోజులకు సరిపడే బిచ్చం రేపు వేస్తారా? వట్టి తెలివితక్కువ."

"బిచ్చమెత్తి సంపాదించడం కాదన్నయ్యా! రేపు పుట్టలో బంగారునాగు, వెండినాగు, డబ్బులు, గుడ్లు మొదలగునవి వేస్తారు. పుట్టలో వేసి వాళ్ళు వెళ్ళిపోగానే మనం తీసుకుంటాం...అంతే...ఆ బంగారం, వెండి, గుడ్లు అమ్మితే బోలెడు డబ్బు వస్తుంది. ఆ డబ్బుతో కోటలోనికి వెళ్ళి మంచిమంచి సరుకొని బజార్లో అమ్మితే బోలెడు లాభం వస్తుంది. ఇంక మనకే బాధ ఉండదు"

వీరయ్య తెలివికి నారాయణ ఆశ్చర్యపోయాడు. కొత్తగా ఆశకూడా మొలకెత్తింది.

"కాని వాటిని తీయడమెట్లా?" మెల్లగా అడిగాడు నారాయణ.

"చేయిపెట్టి తీసుకుంటాం."

"పాములుంటాయేమో?" అనుమానపడ్డాడు నారాయణ.

"నాగులచవితినాడు పాములు కరవవని నీకు తెలీదూ?" అంటూ నవ్వేడు వీరయ్య.

నిజమే నాగులచవితినాడు పాములు కరవవని తన తల్లి చిన్నప్పుడు చెప్పింది. తనకు జ్ఞాపకమే లేదు. వెధవబుర్ర మట్టిబుర్ర.


"అలాగే చేద్దాం వీరయ్యా! కాని ఈ సంగతి ఇంకెవరితోను చెప్పకు. చెప్పేవంటే మనకన్నా ముందు వాళ్ళు తీసేస్తారు."

"అబ్బే! నేనెవ్వరితోను చెప్పను" అన్నాడు వీరయ్య.

ఇద్దరూ మాట్లాడుకుంటూ పడుకొని కళ్ళు మూసుకున్నారు. కాని నిద్ర పట్టలేదు. తనకు ఎక్కువ డబ్బు దొరికినట్లు, ఆ డబ్బుతో పళ్ళవ్యాపారం చేసి అధిక ధనం ఆర్జించినట్లు, తాము ధనవంతులై మేడలలో విహరిస్తున్నట్లు, ఇంకేవేవో తియ్యని కలలు కంటూ నిద్రపోయారు.

తెల్లవారుతూంది. సూర్యుణ్ణి రమ్మని పక్షులు పిలుస్తున్నాయి. తూర్పు దిక్కున చిన్న ఎరుపురంగుతో మేఘాలు కనిపిస్తున్నాయి. పక్షులగోల విని వీరయ్య లేచి నారాయణను మేల్కొలిపాడు.

ఇద్దరు లేచి చెరువుకువెళ్ళి కాలకృత్యాలు తీర్చుకుని, తలంటుకుని, తడిసిన బట్టలు కట్టుకున్నారు. నాగేంద్రుణ్ణి మనసారా ప్రార్థించారు. చెరువుకు దగ్గరిలోనే పెద్ద



ఆంధ్రరాష్ట్రమునకు ఏజెంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజెన్సీస్, విజయవాడ.

# ★ నాగులచవితి ★

పుట్ట ఒకటి ఉంది. ఇంకా దాంట్లో ఎవరూ పాలుపోయలేదు. తిరిగి అక్కడికే చేరుకోవాలని నిర్ణయించుకొని చెరోకవైపు ఊరి బయటనున్న పుట్టలను వెతుక్కుంటూ బయలుదేరారు.

నారాయణ కొంతదూరం వెళ్ళేసరికి ఒక పుట కనుపించింది. దానిచుట్టూ పది మంది స్త్రీ పురుషులు పూజ చేస్తున్నారు. డబ్బున్న వాళ్ళలా కన్పించారు. వారికి కొంచందూరంలోనున్న చెట్టుక్రింద వాళ్ళను గమనిస్తూ కూర్చున్నాడు నారాయణ.

"అబ్బాయ్! బంగారునాగేది?" అడిగాడు ఇంటిపెద్ద ప్రక్కనున్న కొడుకుని.

"పళ్ళెంలో ఉంది నాన్నా" అన్నాడా కుర్రవాడు.

ఇంటాయన పళ్ళెంలోనుండి చిన్న పొట్లం తీసి విప్పి, వెండినాగుని కుర్రవాడికిచ్చి, తనొక కన్నంలో బంగారునాగుని వేశాడు. నారాయణ ఇదంతా గమనిస్తూ కూర్చున్నాడు. పూజ ముగించుకొని వాళ్ళందరు వెళ్ళిపోగానే పుట్టదగ్గరకు చేరాడు.

ఇంటిపెద్ద బంగారునాగు వేసిన కన్నంలోనికి చూశాడు. ఏమీ కనుపించలేదు. చేయిదూర్చి తడిమాడు. చేతికి ఓ గుడ్డు దొరికింది. దాన్ని తీసి బైటపెట్టి, మళ్ళీ చేయిపెట్టి మట్టినితీశాడు. మట్టిలో బంగారు నాగు మిలమిల మెరిసింది. అతని కళ్ళు జిగేలుమన్నాయి. అన్నికన్నాల్లోను వెతికాడు. పైసచిల్లర, మూడు గుడ్లు, బంగారునాగు, వెండినాగు, చలిమిడిముద్ద, నువ్వులముద్ద మొదలైనవి దొరికాయి. వాటిని గుడ్డలో కట్టి ఇంకో పుట్టదగ్గరికి సాగిపోయాడు.

పదిగంటలయింది గాలికి చెట్లు చేస్తున్న శబ్దం తప్పించి చెఱువుదగ్గర అంతా నిశ్శబ్దముగా వుంది. ఉండుండి అక్కడక్కడ కొన్ని పక్షులుమాత్రం గానం చేస్తున్నాయి.

వీరయ్య తనకు దొరికిన వస్తువులు మూటకట్టి, ఆ మూటను పట్టుకొని చెఱువుదగ్గిరకు చేరుకున్నాడు. నారాయణ దూరంలో కనిపించాడు. నారాయణ దగ్గరకు రాగానే వీరయ్య సంతోషంతో కేకవేసి ఎగిరి గంతేశాడు

"ఏమాత్రం?" అన్నాడు నారాయణ.

"చిల్లర, గుడ్లు, బంగారం అన్నీ కలిపి పదిహేను రూపాయలుంటుంది" అన్నాడు వీరయ్య.

"నాకికూడ ఇరవై రూపాయల వరకుంటుంది. మనం బిచ్చంమాని వర్తకం చేసుకుంటూ హాయిగా జీవించవచ్చు" అన్నాడు నారాయణ.

"ఆ పుట్టలో ఎంత దొరికింది. చాలపెద్ద పుట్ట; దానిలోనే చాలమంది పాలు పోస్తారు" అన్నాడు వీరయ్య దగ్గరలోనున్న పుట్ట చూపిస్తూ.

"ఆపుట్టలో నువ్వు వెతికావనుకున్నాను నేనింకా చూడలేదు" అన్నాడు నారాయణ.

"అయితే ఫరవాలేదు. పదిహేనురూపాయలకు ఢోకీ అయిపోతుంది...లే.. నువ్వొక ప్రక్క నేనొకప్రక్క వెతుకుదాం" అంటూ తనమూటను చెట్టుక్రింద పెట్టాడు వీరయ్య. నారాయణకూడ తన మూటను చెట్టుక్రింద పెట్టి పుట్టదగ్గరకు వెళ్ళాడు.

పుట్టమీద ఎనిమిది ప్రమిదలు ఆరిపోయిన వత్తులతో ఉన్నాయి. వాటినిచూసి,

"ఎనిమిది కుటుంబాలీ పుట్టలో వేశారు. చాల ఎక్కువగా దొరకవచ్చు" నన్నాడు వీరయ్య. నారాయణకుకూడ హుషారు హెచ్చింది. ఇద్దరూ చెరొకకన్నంలో చేతులుదూర్చి వెతికారు చెరొక కోడిగుడ్డు దొరికాయి. వాటిని బైటపెట్టారు.

వీరయ్య ఇంకో కన్నంలో చేయిదూర్చి వెతుకుతున్నాడు. నారాయణకూడ ఇంకో కొత్తకన్నంలో చేయిదూర్చాడు. చేతికేదో మెత్తగా తగిలింది.

"మొదట వెన్న చలిమిడిముద్ద దొరికిందీ కన్నంలో" అన్నాడు దానిని పట్టుకుని బైటకు తీస్తూ.

చేయి బైటకుతీస్తూంటే, చేతికేదో చుట్టుకుంటున్నట్లుగా అనిపించింది. కొద్దిగా గాబరాపడుతూ బైటకు తీశాడు. చేతికి చుట్టుకున్న నాగుపామును చూసి 'కెవ్వు' మని కేకవేశాడు నారాయణ. వీరయ్య గతుక్కుపడి నారాయణవంక చూశాడు నారాయణచేతికి చుట్టుకున్న త్రాచుకోడెని చూసి భయంలో కంపించిపోయాడు వీరయ్య.

"వదిలేయ్ అన్నయ్యా...వదిలేయ్" అంటూ భయంతో కేకలువేశాడు. నారాయణ భయంతో గజగజ వణికిపోయాడు. వదిలేద్దామని ఎంత ప్రయత్నించినా అతని వ్రేళ్లు విడావలేదు త్రాచుపాము తన పడగ విప్పి, ఓసారి నారాయణ మొగంవైపు చూసి, అతని చేతిపై "బుస్సు" మంటూ ఓకాటు వేసింది నారాయణ చేతివ్రేళ్ళకు పట్లు తప్పాయి పాముని వదలేశాడు. పాము పుట్టలోనికి వెళ్ళిపోయింది నారాయణ నేలపై కూలిపోయాడు "అన్నయ్యా" అంటూ వచ్చి కూలిపోతున్న నారాయణను పట్టుకున్నాడు వీరయ్య. తన కమీజు చింపి కాటుకిపైగా గట్టిగా కట్టుకట్టి,

"నువ్విలాగే ఉండన్నయ్యా! నేనువెళ్ళి మంత్రగాడిని తీసుకువస్తా"నంటూ లేచాడు వీరయ్య.

నారాయణ వీరయ్యచెయ్యి గట్టిగా పట్టుకొని, "వద్దు తమ్ముడూ... నేనింక బ్రతకను నీవటు వెళ్ళగానే నేను చనిపోతాను"

"ఏమిటేదన్నయ్యా! ఇప్పుడు దొరికిన డబ్బంతా ధారపోసైనా నిన్ను బ్రతికించుకుంటాను"

నారాయణ కన్నులనుండి బలబల కన్నీరొలికింది. అంత్యకాలం సమీపిస్తున్నట్లు గ్రహించుకున్నాడు

"నా ఆఖరికడియల్లో నీవు నాదగ్గర లేకపోతే నామనస్సుకు శాంతి ఉండదు. తమ్ముడూ.. వృథా శ్రమపడకు. దొరికిన వన్నీ అమ్మి వగరురూపంగా మార్చి పట్టుకొని వర్తకం మొదలుపెట్టు. వచ్చే లాభం అంతా ఖర్చు చెయ్యకుండా గుప్తంగా డబ్బుని దాచుకో. ఏం! అలా చేస్తావా?"

"అలాగే చేస్తానన్నయ్యా" అన్నాడు వీరయ్య గద్గదస్వరంతో.

"నన్ను మర్చిపోవు...కదూ...త...మ్ముడూ..." నారాయణ నోటినుండి వరి మాట రాలేదు. దొంగలు కక్కుకుంటూ ప్రాణాలు విడిచాడు. "అన్నయ్యా"అంటూ గొల్లుమని శవంపై పడ్డాడు వీరయ్య.

అతని ఘోష విని నాగేంద్రుడు పుట్ట బైటకొకసారి తొంగిచూసి మళ్ళీ లోనికి వెళ్ళిపోయాడు. ★

అకాలనెరసి, బట్టతల అవుటకు
కాష్మీర్ - కుసుం
మీ ఇష్టమైన సూనెలో వాడండి
యునైటెడ్ కెమికల్స్, బందరువీధి, మద్రాసు-1. విజయవాడ.
చర్మ ఉపద్రవములకు, అపాయములకు
అత్యుత్తమమైన సుగంధ ములాము
సాంటలకస్
గజ్జి, పుండ్లు, కాలుతు, మొటిమలు

రవి టాయ్‌లెట్స్
అందమునకు, ముఖవర్చస్సుకు




సోల్ ఏజంట్లు:—
శివసుబ్బరాజ్ & కో., మద్రాసు 21